# తరలి రారమ్మా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

ఈ గీతం ఆకాశవాణి ప్రసారం చేసే శ్రీ చిత్తరంజన్ గారి సంగీత పాఠాలు అనే కార్యక్రమంలోనిది అని శ్రీమతి సరస్వతి గారు తెలియచేస్తున్నారు. ఈ గీతంలో ఆంధ్రదేశంలోని మన సుందరమయిన నదుల గురించి చక్కగా వివరించారు.

తరలి రారమ్మా తరలి రారమ్మా
గౌతమీ మంజీరహేలా నాగావళీ
ఓ వంశ ధారా తుంగభద్ర పినాకినీ
ఉత్తుంగ వంగా కృష్ణవేణీ (తరలి రారమ్మా)

నురుగులా ముత్యాలా చెరగులా
తరగ మడతల పావడాతో
తురిమి శిగలో రెల్లు పూలూ
మంఝురులు ఝురులై సోయగాలతో (తరలి రారమ్మా)

ఆవలి దరి యెల మావి తోటలు

యీవలి దరి వరి చేల వూటలు

అవల యీవల దూకుచూ తల లూపుచూ

రాయంచ నడకల

తరలి రారమ్మా తరలి రారమ్మా

గౌతమీ మంజీరహో నాగావళీ

ఓ వంశ ధారా తుంగభద్ర పినాకినీ

ఉత్తుంగ వంగా కృష్ణవేణీ

తరలిరారమ్మా

Keywords: lalita sangItam, lalita sangIta pATalu, lalita sangeetam, SrImati saraswati bhaTTAr, All India Radio Yuva vANi kAryakrama prasAramulu, lalita sangeetam, light music songs from all India rADio, SrI chittaranjan gAri pATalu, sangeeta pAThAlu, tarali rAramMA, tungabhadrA, pinAkinI, manjeerA, vamSadhAra, rAyanca naDakala, vari cEla ooTalu, mutyAla ceragulu, gautamI